# 3

# దేవుని ఆజ్ఞ ఒకే విభాగంలోని ఇతర మతాచారములను విస్మరిస్తుందా?

*ప్రారంభమునకు: దేవుని అనుకూల ఆజ్ఞ "అడుగుతుంది," "మినహాయిస్తుంది" మరియు "అనుమతిస్తుంది." ఇది దేన్ని అడుగుతుంది? అని మనం అడుగవచ్చు. మరియొక ప్రశ్న అడుగదగిందేమంటే, "ఒక ఆజ్ఞ మినహాయిస్తుందని లేదా మనం ఎలా తెలుసుకోగలం?"*

లేఖనాలను వ్యాఖ్యానించునప్పుడు, ఒక నిర్దిష్ట పద్ధతి లేదా ఆచారం క్రొత్త నిబంధనకు ఆవశ్యకమైనప్పుడు, రెండు ప్రశ్నలు ఇంకనూ మిగిలేయున్నాయి: (1) దేవుని ఆజ్ఞకు లోబడుటలో ప్రాముఖ్యమైన వివరాలు ఎన్ని ఉంటున్నాయి? (2) దేవుని ఆజ్ఞలో ప్రాముఖ్య కోణాలు, ఇతర ఆచారాలను పద్ధతులను విమర్శిస్తాయా, ఉపేక్షిస్తాయా?

ఉదాహరణకు, రక్షణపొందుటకు బాప్తిస్మం అవసరం అని, బాప్తిస్మం అనేది ఆవశ్యకం అని అదికూడ ముంచుట ద్వారానే బాప్తిస్మం ఇవ్వాలని క్రొత్త నిబంధన స్పష్టంగా బోధిస్తుంది. ఈ విషయాలను మనం స్పష్టంగా అర్థం చేసుకున్నాగాని ఇంకనూ అనేక ప్రశ్నలు మిగిలియుంటాయి. ఎవరు బాప్తిస్మం ఇవ్వాలి? (బాప్తిస్మాన్ని క్రైస్తవుడే ఇవ్వాలా? అది పురుషుడే చేయాలా? లేదా బోధకుడే జరిగించాలా?) ఎటువంటి నీటిలో బాప్తిస్మం ఇవ్వాలి? (అది సహజసిద్ధ సదస్సా? ప్రవహిస్తున్న నీరు ఉండాలా? తాజా ప్రత్యేక తొట్టిలో ఇవ్వాలా?) ఉదాహరణకు, క్రైస్తవేతరునిచే ఇయ్యబడిన బాప్తిస్మం చెల్లుతుందా? అని మనం ప్రశ్నించవచ్చు. బాప్తిస్మం ప్రవహించే నీటిలో ఇయ్యబడకపోతే అది వాక్యానుసారమా అని మనం అడుగవచ్చు.

### దేవుని ఆజ్ఞలు ప్రత్యేకమైనవా?

మినాహాయించబడిన ఆచారాలను దేవుని ఆజ్ఞలు క్రమపరుస్తాయా లేదా, ఆ ఆచారాలను చేయువారిని శిక్షకు గురిచేస్తాయా?

"మొదటి శతాబ్దంలోనివారు ఆరాధనలో వాయిద్యములు వాడలేదు, కాబట్టి, ఆరాధనలో వాయిద్యములు లేకుండా పాడడం సరియని నేను నమ్ముతున్నాను. అయితే ఆరాధనలో వాయిద్యములు వాయించుట తప్పు అని చెప్పుటకు వారికి అధికారం లేదు" అని ఒకరు అనవచ్చు. "ప్రభురాత్రి భోజనమును ప్రభుదినానే తీసుకోవాలని వాక్యం బోధిస్తుంది. కానీ, శనివారం రాత్రి దాన్ని ఆచరించుటను వాక్యం కాదనడం లేదు" అని ఒకరు అనవచ్చు.

ఇందుకు భిన్నంగా, దేవుని ఆజ్ఞలు ప్రత్యేకమైనవి అని వాక్యం రుజువు యిస్తుంది. ఈ రుజువును బట్టి మనం ఎరిగియుండాలి.

**మనుష్యుల విధులు ప్రత్యేకమైనవి**

వాటి స్వభావం ప్రకారం, ఆజ్ఞలు (మొదలు, నియమాలు లేక ఆవశ్యకతమైనవి) ప్రత్యేకమైనవి. తమ పౌరులు ఆదాయపన్నును ఏప్రిల్ 15లోగా చెల్లించాలని అమెరికా విధులు చెప్తున్నాయి. కాబట్టి, ఆదాయపన్నున్న పత్రాలను సమర్పించకపోవడం లేదా ఏప్రిల్ 15 తరువాత పన్నుని ఇవ్వడం వంటి ఆచారాలను పనులను ఇది నిషేధిస్తుంది.[1] ఒకవేళ ఎవరైనా పౌరుడు ఈ విధిని సిద్ధాంత పరంగానైనా అతిక్రమిస్తే అతడు దీని వెల చెల్లించాలి. శిక్షనూ పొందాల్సియుంటుంది. ఒకవేళ ఒక టీచరు ఒక విద్యార్థి నుండి ఒక అసైన్‌మెంటును సరిగ్గా వ్రాసి పది పేజీల నిడివిగలదిగా, నెలాఖరులోగా సమర్పించాలని ఆజ్ఞాపించియుంటే, దాన్ని సమర్పించకపోవడం; టీచరు అనుమానించకుండా మరోటి వ్రాయడం; సమయం అయిపోయిన తరువాత దాన్ని సమర్పించడం; దాన్ని అయిదు పేజీలు వ్రాయడం లేదా దాన్ని సరిగ్గా చేయకపోవడం వంటి పనులను అది నిషేధిస్తుంది, మినాహాయిస్తుంది. ఇటువంటి వాటికి ఫలితం వేరుగా ఉంటుందని విద్యార్థికి తెలిసేయుంటుంది.

**దేవుని ఆజ్ఞలు ప్రత్యేకమైనవి**

ఇతర పద్ధతులను ఖండించేంతగా దేవుని ఆజ్ఞలు ప్రత్యేకమైనవని వాక్య ఉదాహరణలు తెలియజేస్తున్నాయి. దీనికి తగిన మంచి ఉదాహరణ లేవీయకాండం 10:1–3లో కనబడుతుంది. ఇందులో అహరోను యొక్క కుమారులు "యెహోవా తమకాజ్ఞాపింపని వేరొక అగ్నిని ఆయన సన్నిధికి తేగా, యెహోవా సన్నిధినుండి అగ్ని బయలుదేరి వారిని కాల్చివేసెను." నాశనం దీని ఫలితం.

వారు ఎందుకు దేవునిచేత శిక్షింపబడ్డారు? వారు దేవుని ఆజ్ఞలలో ఒక దానిని అతిక్రమించారు. బలిపీఠము నిమిత్తం దేవుడు ఒక నిర్దిష్ట అగ్నిని నియమించాడు. కానీ వారు దేవుడు ఖచ్చితంగా చెప్పిన విధంగా చేయనక్కర్లేదనుకున్నారు. దేవుడు నిర్దేశించిన అగ్నినే వాడడం మరింత కష్టమో లేదా అతి సుళువో అయ్యుంటుంది. క్రొత్తది అయితే బాగుంటుందని వారనుకొనియుంటారు. "దేవుడు ఫలానా అగ్నిని ఉపయోగించమని చెప్పాడు కానీ, వేరే అగ్నిని వాడొద్దని చెప్పలేదు గదా!" అని వారనుకొనియుంటారు. వారి కారణం ఏదయినా, వారు తప్పే చేశారు. ఒక నిర్దిష్ట అగ్నిని దేవుడు వాడుచున్నాడంటే మిగతా వాటినన్నిటిని ఆయన నిషేధించినట్లే! దేవుని నిర్దిష్ట ఆజ్ఞను అతిక్రమించినందుకు తమ ప్రాణాలను అర్పించవలసివచ్చింది.

అయితే ఈ ఉదాహరణ పాత నిబంధన నుండి తీసుకోబడింది. ఈనాడు మనమీద దాని విధులు బంధింపబడిలేవు. అదే సమయంలో పాత నిబంధనలో వ్రాయబడియున్నది మనలను హెచ్చరించడానికి మరియు ప్రోత్సహించడానికి (1 కొరింథీయులకు 10:11; రోమీయులకు 15:4). అటువంటి సూత్రములలో దేవుడు ఈనాడు మనతో వ్యవహరించడనువారు ప్రమాదకర భావనలో ఉన్నారు.

నిజానికి, క్రీస్తు బోధనందు నిలిచియుండక (2 యోహాను 9) దానినుండి దూరంగా తొలగిపోవడం లేదా దైవావేశిత సందేశమునకు ఇతర విషయాలను చేర్చుడం (ప్రకటన 22:18, 19) వంటివాటికి వ్యతిరేకంగా క్రొత్తనిబంధన హెచ్చరిస్తుంది. దేవుని ఆవశ్యకతలను జరిగించకపోవడమనే ప్రమాదం గురించి మనుష్యులను హెచ్చరించుటకు ఈ వాక్యం

ఇయ్యబడింది. అలాగే వారు ఆవశ్యకతల మినాహాయింపు స్వభావాన్ని అతిక్రమించకుండానే ఇది యియ్యబడింది.

దేవుని ఆజ్ఞలు ప్రత్యేకమైనవి కాబట్టి అది వేటిని మినహాయిస్తుందో గుర్తించడం అవసరం.

## ఒక ఆజ్ఞ దేన్ని నిషేధిస్తుందో ఎలా కనుగొంటాము?

ఒక ఆజ్ఞ దేన్ని నిషేధిస్తుందో కనుగొనేందుకు ఆ ఆజ్ఞ యొక్క స్వభావమును చాలాదగ్గరగా పరిశీలించాలి. ఆజ్ఞలు అనుకూలంగాను, ప్రతికూలంగాను ఉంటాయి. “అనుకూల ఆజ్ఞ” అంటే ఫలనాపని చేయమని మనల్ను ఆదేశించేది. “ప్రతికూలాజ్ఞ” అంటే ఫలాని పనిని చేయవద్దని మనల్ను ఆదేశించేది.

**ఆజ్ఞలు మూడు పనులు చేస్తాయి: ఆవశ్యకం, నిషేధించడం, అనుసరించడం**

ఆజ్ఞల క్రియ స్వభావాన్ని బట్టి అది మూడు పనులను చేస్తుంది. అవి (1) కోరుతుంది, (2) నిషేధిస్తుంది, మరియు (3) అనుమతిస్తుంది. కొన్ని వాక్య మాదిరిల ఆధారంగా వీటిని పరిశీలించుదాము.

*నోవహు ఓడ.* చితిసారకపు మ్రానుతో ఓడను నిర్మింపమని నోవహు ఆదేశింపబడ్డాడు (ఆదికాండము 6:14). ఈ ఆజ్ఞ (1) చితిసారకపు మ్రానుతో ఓడను చేయాలని *కోరుతుంది*; (2) వేరే చెక్క లేదా మ్రానుతో ఓడను నిర్మించాలని *నిషేధిస్తుంది*; (3) ఆ చెక్క లేదా మ్రాను ఎక్కడ దొరికితే అక్కడనుండి పట్టుకువచ్చి ఎక్కడ నిర్మించదల్చుకున్నాడో అక్కడకు తరలించి అతడి లక్ష్యసాధనంలో దాన్ని నిర్మించేందుకు *అనుమతినిస్తుంది.*

*సబ్బాతు.* ఇశ్రాయేలీయులు సబ్బాతును ఆచరించాలని మోషే ధర్మశాస్త్రం ఆజ్ఞాపిస్తుంది. ఈ ఆజ్ఞ (1) విశ్రాంతి దినమును జ్ఞాపకం చేసుకొని ఆచరించి దానిని పరిశుద్ధముగా *ఆచరించాలని* (నిర్గమకాండము 20:8) ప్రత్యేకించి ఆ దినమున ఏ పని చేయకూడదని *కోరుతుంది.* (2) విశ్రాంతిదినమును పరిశుద్ధముగా వారంలో ఆ రోజు గాకుండ మరో దినాన ఆచరించడమును అది *నిషేధిస్తుంది.* (3) “పని” కానటువంటి ఏ కార్యములనైనా ఆ దినాన *అనుమతినిస్తుంది.*

*ప్రభు రాత్రి భోజనం.* దీని విషయమై సూచనలు యిలా ఉంటాయి (1) ప్రభువు భోజనంలో రొట్టె మరియు ద్రాక్షారసమునే ఉపయోగించాలని ఇది *కోరుతుంది*; (2) వేరే ఇతర పదార్థములను (అనగా చాక్లెట్లు మరియు నిమ్మరసం) వాడకమును ఇది *నిషేధిస్తుంది*; (3) ఇది వరుసలలో కూర్చున్న విశ్వాసుల యొద్దకు తేబడడము లేదా వారే బల్లయొద్దకు వచ్చుటను ఇది *అనుమతిస్తుంది.* మరియు పదార్థములను చెక్క, రాయి, స్టీలు, గాజు లేదా ప్లాస్టిక్ పాత్రలలో అందించడమును అనుమతిస్తుంది.

*బాప్తిస్మం.* బాప్తిస్మమనే ఆజ్ఞ (1) విశ్వాసులు తమ పాపముల ప్రాయశ్చిత్తం నిమిత్తం ముంచబడుట ద్వారా బాప్తిస్మం పొందాలని *ఆదేశిస్తుంది*; (2) శిశు బాప్తిస్మం, చిలకరింపు బాప్తిస్మం, పాప క్షమాపణ వలనైన బాప్తిస్మంగాక, పాప క్షమాపణ పొందేందుకు బాప్తిస్మం తీసుకోవడమును *నిషేధిస్తుంది*; (3) ముంచుటకు అనువైన ఏ నీటిలోనైనా బాప్తిస్మమును ఇది *అనుమతిస్తుంది.*

వాస్తవిక ఆజ్ఞలు ఆదేశిస్తాయి, నిషేధిస్తాయి మరియు అనుమతిస్తాయి అన్న సత్యం ప్రసిద్ధమైనది. అయితే, బైబిలు వాక్యంలోని ఆజ్ఞను ఆలోచించునప్పుడు, ఆజ్ఞ విషయమై ఆ ఆజ్ఞ ఎలా ఆదేశిస్తుంది, దేన్ని నిషేధిస్తుంది, ఏం అనుమతిస్తుంది అన్న ప్రశ్న తలెత్తవచ్చు.

## ఒక ఆజ్ఞ ఆదేశించడం, నిషేధించడం మరియు అనుమతించడం మధ్యగల భేదమును కనుగొనుట

*ఒక ఆజ్ఞ దేన్ని ఆదేశిస్తుంది* అనేది ఆజ్ఞలోనే కనబడుతుంది. ఉదాహరణకు, సంఘం కూడుకొనుటకు ఆజ్ఞాపింపబడింది. సంఘం కూడుకోవాలన్న నిర్దిష్ట ఆజ్ఞ క్రొత్త నిబంధనలో స్పష్టంగా కనబడకపోయినా, మొదటి శతాబ్దపు సంఘం కూడుకునేదన్న సాక్ష్యం మనకు స్పష్టమవుతుంది (చూడండి హెబ్రీయులకు 10:25; 1 కొరింథీయులకు 14; 16:1, 2). ఆది సంఘం వారంలో మొదటి రోజున కూడుకునేదన్న విషయమై అపొస్తలుల కార్యములు మరియు సంఘ చరిత్ర ప్రతులలో ఎన్నో ఉదాహరణలు కనబడుతున్నాయి. *క్రొత్త నిబంధన సంఘం ఈ విధానాన్ని అనుసరించింది; సంఘం క్రమం తప్పక కూడుకోవాలి.*

*దేవుడు ఆజ్ఞాపించిన దానికి విరుద్ధంగా చేయకుండా సంఘాన్ని హెచ్చరించేది నిషేధము.* కూడుకొను విషయంలో క్రైస్తవులు ఎవరికి వారే నేరుగా ఆరాధించడం మరియు సహవాసముగా కూడుకొనక పోవడమును ఇది నిషేధిస్తుంది.

*సంఘం ఆజ్ఞను పాటించులాగున చేయునది మరియు చేయకూడనిది కానిది అంతయూ అనుమతించబడేది.* ఉదాహరణకు, వారంలో ప్రతిరోజూ కూడుకొనకూడదని ఏ నిషేధము లేదు.[2] అలాగే ఒక నిర్దిష్ట ప్రాంతంలోనే కూడుకోవాలని వాక్యంలో ఏమీ చెప్పబడలేదు. కాబట్టి సంఘం తన స్వంత నిర్మాణంలో, ఒక అద్దె హాలులో, ఒక ఇంటిలో లేదా బహిరంగముగానైనా కూడుకొనవచ్చును.

## క్రొత్త నిబంధన ప్రత్యేకంగా ఏమి కోరుతుంది?

ఇక ఇప్పుడు ప్రశ్న ఏమంటే, "సంఘంలో ప్రవేశించుటకు క్రొత్త నిబంధన ప్రత్యేకంగా ఏమని ఆదేశిస్తుంది?" ఒకవేళ, "సంఘంలో చేర్చబడుటకు నీరును ఉపయోగించాలి" అని దేవుడు చెప్పియుంటే, నీటికి సంబంధించిన ఏదేని పని చేస్తే సరిపోతుంది. అయితే, ఆయన "బాప్తిస్మం" అని చెప్పారు. దీనికి "ముంచుట" అని అర్థం. ముంచడమునకు బదులుగా మనం దేన్నీ చేర్చలేము. వాక్య ఆజ్ఞలలో ఏది మినహాయించబడిందనుటకు ఇటువంటి భావనలు ఈ నియమాన్ని నియమిస్తున్నాయి: *అన్ని విషయాలలో ఏదైనా ప్రత్యేకంగా ఆవశ్యకంగా ఉంటే, దాని సంబంధితమైనవన్నియూ నిషేధించబడినవి.*

### పరీక్షా సంగతి: ఆరాధనలో వాయిద్యములనుపయోగించడం గురించి ఏమిటి?

మనం చూసిన సూచనలను ఎలా అన్వయించాలో చూద్దాము. ఆరాధనలో వాయిద్యమునుపయోగించడం అనే అంశమును చూద్దాము.[3]

మొదటి శతాబ్దపు సంఘంలో ఆరాధన సమయంలో వాయిద్యముల సహాయం లేకుండానే పాడారు అన్న విషయాన్ని గుర్తించిన మొదట ఆ విధానం ఈనాడు ఆరాధనలో వాయిద్యములు వాయించడమును నిజంగానే నిషేధిస్తుందా అని కొందరు ప్రశ్నిస్తుంటారు.

ఇంతకుమునుపు చెప్పబడిన "ముక్తాయింపు నియమాన్ని" చూద్దాము: "ఆజ్ఞ విషయంలో ఏదైనా ప్రత్యేకంగా ఆవశ్యకమైతే, కాదని సంబంధితమైనవన్నియూ నిషేధించబడతాయి. "ఆరాధనలో వాయిద్యములు ఉండాలి" అని దేవుడు చెప్పియుంటే, మనకిష్టమైన వాయిద్యములను, సంగీతాన్ని స్వరాలను, రెండింటిని మనం ఉపయోగించే వాళ్ళము. కానీ మనం పాటలు పాడి మన హృదయంలో ఆనందించాలని దేవుడు ఆజ్ఞాపించాడు (ఎఫెసీయులకు 5:19; కొలొస్సయులకు 3:16). ఈ విధంగా, సంఘంలో దేవున్ని ఆరాధించేందుకు ఆయన నిర్దిష్ట విధానాన్ని సూచించాడు. అది స్వరం, స్వరమునకు తోడుగా లేదా దానికి బదులుగా పరికరములను ఉపయోగించడం అన్నది, "దేవుడు ఓడ నిమిత్తం చితిసారకపు మ్రానును వాడమన్నాడు గాని నేను దేవదారు మ్రానును వాడతాను" లేదా "ఓడ నిమిత్తం దేవదారు మరియు చితిసారకపు మ్రానులను వాడతాను" అని నోవహు చెప్పడం వలె ఉంటుంది.

లేఖనము మౌనమును గౌరవించాలని వ్యాఖ్యాన గ్రంథకర్తలు చెప్తుంటారు. అంటే ఆరాధనలో వాయిద్యములను ఉపయోగించే విషయమై వాక్యం మౌనంగా ఉంది కాబట్టి మనం దాన్ని వాడకూడదు. అయితే లేఖనాల మౌనమే నిషేధించడంలేదు గాని, లేఖనాలు ఏం చెప్తున్నాయో అది నిషేధించబడింది; ఒక పద్ధతి అవసరమని లేఖనాలు చెప్తుంటే, ఆ నిర్దిష్ట పద్ధతిని ఇతర ఆచారాలను నిషేధిస్తుంది.

ఇటువంటి వాదనకు గల ఉదాహరణ హెబ్రీయులకు 7లో కనబడుతుంది. "మన ప్రభువు యూదా సంతానమందు జన్మించెననుట స్పష్టమే; ఆ గోత్ర విషయములో యాజకులను గూర్చి మోషే ఏమియు చెప్పలేదు" (హెబ్రీయులకు 7:14 వచనం). యేసు లేవి క్రమ ప్రకారంగాక మెల్కీసెదెకు క్రమం ప్రకారం యాజకుడని గ్రంథకర్త చెప్తున్నాడు (11-17 వచనాలు) ఇది స్పష్టమని అతడు చెప్తున్నాడు. ఎందుకంటే యేసు యూదా సంతానమందు జన్మించాడు. అది యాజకులకు సంబంధంలేని గోత్రం అని ధర్మశాస్త్రం చెప్తుంది. యూదా మరియు యాజకత్వం విషయంలో ధర్మశాస్త్రం మౌనంగా ఉందంటే, పాత నిబంధనలోని న్యాయబద్ధ యాజకులు వేరే గోత్రంవారని అర్థమవుతుంది. మరో మాటలో చెప్పాలంటే, యాజకులు లేవీ గోత్రపు వారని దేవుడు నిర్దిష్టంగానే చెప్పే యాజకుడు వేరే గోత్రంనుండి వచ్చే సాధ్యతను ఆయన నిషేధిస్తున్నాడు. "యాజకులు లేవి గోత్రంనుండే రావాలి. రూబేను, షిమ్యోను, యూదా, బెన్యామీను లేదా మరే గోత్రంనుండి కాదు" అని ఆయన ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. యాజకులు లేవీ గోత్రంనుండి వస్తారని చెప్పడం ద్వారా మిగతా గోత్రాల ద్వారా యాజకులు రావడమును (ధర్మశాస్త్ర ప్రకారం, న్యాయబద్ధంగా) ఇది నిషేధిస్తుంది. ధర్మశాస్త్రమునకు లోబడి యేసు యాజకుడయ్యే సాధ్యత నిషేధించబడింది. ఎందుకంటే, లేఖనాలు ఆ విషయం పై మౌనంగానున్నందుకు కాదుగాని, ఎవరు యాజకులుగా ఉండాలో ధర్మశాస్త్రం నిర్దేషించడమును బట్టి!

మరియొక ఉదాహరణ. ప్రభు రాత్రి భోజన విషయంలో చూద్దాము. ప్రభువు రాత్రి భోజనంలో రొట్టె మరియు ద్రాక్షారసమును ఉపయోగించే ఆవశ్యకతను గూర్చిన రుజువును క్రొత్త నిబంధన చూపిస్తుంది. దేవుడు ప్రత్యేకించి చాక్లెట్లు, నిమ్మరసమును ఉపయోగించవద్దని చెప్పకపోయినా, రొట్టె మరియు ద్రాక్షారసములు నిర్దేషించినవి చాలు, మరేతర పదార్థములను వాడకుండా ఉండడానికి, వాటిని నిషేధించడానికి లేఖనముల మౌనం కారణం కాదుగాని, క్రైస్తవులు ఏం వాడాలో దేవుడు నిర్దిష్టంగా పేర్కొనడం కారణం. అదే విధంగా, స్వరం

ద్వారా మనం దేవున్ని ఆరాధించాలని ఆయన చెప్పినప్పుడు, ఆరాధనలో వాయిద్యములను ఉపయోగించడమును ఆయన నిషేధిస్తున్నాడు.[4]

లేఖనములను వ్యాఖ్యానించునప్పుడు, క్రొత్త నిబంధనలోని సంఘాచారములను ఈనాటి సంఘమునకు అన్వయించునప్పుడు, మొదటిగా, ఆ ఆచారములు తరువాతి కాలంలో సంఘమునకు అవసరమైయున్నవో లేదా అని చూడాలి. తరువాత వివాదాస్పద ఆచారాలు నిషేధించబడ్డాయని గుర్తించాలి. ఆ విషయమై, మనం "మినహాయింపు నియమాన్ని" అన్వయించాలి: *ఒక ఆజ్ఞ విషయమై ఏదైనా ప్రత్యేకంగా ఆవశ్యకమైతే, దానికి సంబంధ మేదైనను నిషేధించబడుతుంది.*

## ఆక్షేపణములకు సమాధానముందా?

ఈ పాఠంలో చెప్పబడిన బోధనల విషయమై ఆక్షేపణలు ఎదురవవచ్చు. వాటిలో కొన్ని చూద్దాము.

### "మరింత చట్టబద్దము"

దేవుని ఆజ్ఞల యొక్క ప్రత్యేక స్వభావం క్రొత్త నిబంధనను ఒక చట్టబద్ద వ్యవస్థగా చేస్తుంది అని కొందరి ఆక్షేపణ. అయితే క్రైస్తవ్యం కృపాసహితం కాదా అని కొందరు అనవచ్చు. దీనికి రెండు సమాధానాలు ఇయ్యవచ్చు.

మొదటిగా, క్రొత్త నిబంధన కృపా సహితమైనదైనా, ఇందులో కొన్ని తప్పనిసరి ఆవశ్యకతలున్నాయి. క్రొత్త నిబంధనలో ఎక్కడయితే విధేయత చూపించవలసిన విషయం ప్రస్తావించబడిందో (మత్తయి 7:21; రోమీయులకు 6:17, 18; హెబ్రీయులకు 5:8, 9 వంటివి). ఆ వాక్య భాగములకు *క్రైస్తవులు విధేయులై యుండవలసిన ఆజ్ఞల గురించి చెప్తున్నాయి.* క్రొత్త నిబంధన "క్రీస్తు నియమం" (గలతీయులకు 6:2) అని చెప్తుంది. క్రైస్తవ వ్యవస్థ, న్యాయ, చట్ట ఆవశ్యకమైనది గాకపోయినా గాని, ఇందులో విధులు (ఆజ్ఞలు, ఆవశ్యకతలు, ఆదేశాలు) ఉన్నాయని క్రొత్త నిబంధన సూచిస్తుంది.

రెండవదిగా, క్రైస్తవ్యంలోని చట్టబద్ద ఆవశ్యకతల పాత్రను ఏ క్రైస్తవుడూ అపార్థం చేసుకోకూడదు. విధేయత చూపవలసిన విధులున్నాయి. అయితే, అది దేవుని స్వభావం ఉద్దేశాలకు సంబంధించినవి. అంతేగాకుండా అవి మన మేలు కొరకు మరియు దేవుని మహిమ నిమిత్తమైనవి. అది మన స్వనీతిని చూపించేందుకు కాదు, విధులకు లోబడడం అనేది దేవుని కృపను పొందుకున్న ఫలితం కాదు.

### "మరింత తార్కికము"

ఇక్కడ లేవనెత్తబడే మరో అభ్యంతరము ఏమంటే, వాక్య వ్యాఖ్యానంలోని విధానాలలో ఇక్కడ చెప్పబడింది మరింత తార్కికముగా ఉందనడం. ఇక్కడ చెప్పబడింది మరీ తార్కికవాదంగా ఉందని, ఇది హృదయం కంటే, తలకు ఎక్కువగా ఎక్కదని అనుకుంటారు. క్రీస్తు మార్గం హృదయానుసార జీవిత మార్గం అని ఇది హేతువాదం, తార్కికవాదం కాదు అని వీరు గుర్తించాలి.

మొదటిగా, క్రైస్తవ్యం అనేది తార్కిక వాదంకాదని ఇది భావోద్వేగాలు, హృదయ

అంతరంగములకు సంబంధించిన మార్గం అని మనం అంగీకరిస్తుండగా, క్రీస్తు యొక్క మార్గం మానవ మేధస్సు, దానిలోని తార్కిక బుద్ధికి సంబంధించినదని మనం నమ్ముతాము. మనం దేవున్ని "హృదయం," "ఆత్మతోనే" గాకుండా "మనసుతోనూ ఆరాధించాలని" యేసు చెప్పారు (మత్తయి 22:37). అంతేగాకుండా, యేసు బోధించినది, అపొస్తలులు బోధించినది, వ్రాసినది అర్థం చేసుకొనుటకు చదువరుల మనసుకు సవాలుగా ఉంది. లేఖనములను అన్వయించడములో తార్కిక ఆలోచన, మేధస్సునుపయోగించడంను త్రోసిపుచ్చడం వాక్యానుసారంకాదు, క్రైస్తవ్యం కాదు.

రెండవదిగా, వ్యాఖ్యానములో తార్కిక విధానమునకు వ్యతిరేకంగా వాదించడం అనేది అసంబద్ధమైనది. ఒకరు చేసే వాదములలో ఏదో ఒక తార్కిక పద్ధతి ఉంటుంది.

మూడవదిగా, కొన్ని మతాచారములను నిషేధించడంలోని కారణములు అర్థం చేసుకోవడానికి కష్టమైనవి కావు. అలాగాక ప్రతిరోజు నియమాలు, చట్టాలను వాడుతున్నవారికి ఈ తార్కికము సులభంగా గ్రాహ్యం అవుతుంది.

## "అధిక వరణాత్మకం"

"మినహాయింపు" దాదాపు అన్ని ఉదాహరణల మీద ఆధారపడుతుంది. అదే సమయంలో, తన విధులను అతిక్రమించిన వారిపై దేవుడు చూపిన కృప సంఘటనగా ఉదాహరణలను ఇది విస్మరిస్తుందని కొందరు సంపూర్ణ సత్యమును చెప్పవచ్చు. ఈ ఉదాహరణలు మరీ ఏరికోరినవని అవి వ్యక్తిత్వమును చూపించడం లేదని వీరు అభ్యంతరం చెప్పవచ్చు.

దేవుడు కొన్ని సందర్భాల్లో తన నియమాలను ఉపేక్షించాడన్నది సత్యం. అలాగే కొన్నిసార్లు వాటిని అతిక్రమించిన వారిని ఆయన శిక్షించనూ లేదు. ప్రత్యేకించి, లేవియకాండము 10:16-20లో అహరోను యొక్క మిగతా కుమారుల విషయమై మోషే అసంతృప్తిని వ్యక్తపరుస్తున్నాడు. ఎందుకంటే వారు పరిశుద్ధ స్థలంలో బలి అర్పణను తినే విషయంలో వైఫల్యం చెందారు. అయితే, ఈ విషయంలో దేవుని విధి అతిక్రమించబడితే, ఉల్లంఘించిన వారు శిక్షించబడలేదు. "వేరొక అగ్ని" సంఘటన (లేవియకాండము 10:1-3) మరియు పరిశుద్ధ స్థలంలో బల్యర్పణను తినకపోవడం వంటి సంఘటనల మధ్య భేదం అస్పష్టం. ఎందుకంటే దేవుడు అగ్ని విషయంలో ఒకరిని శిక్షించి, మరో విషయంలో ఉపేక్షించాడు?[5] బహుశ, ఆ తేడా, ఆ సందర్భంలోనున్న ప్రజల ఉద్దేశాలు హృదయాల విషయంలో ఉండి ఉండవచ్చు. బహుశ ఒకరిది ఉద్దేశ పూరితం అయితే మరొకరిది అందులోని సంఘటన అయ్యుండవచ్చు (చూడండి సంఖ్యాకాండము 15:27-31).[6] ఒకవేళ అదే అయితే ఈ ఉదాహరణ ఒక సూత్రమును సూచిస్తుంది. ఉద్దేశ పూరితంగా పాపం చేసిన వారి విషయంలో ఒక విధంగా, అనుకోకుండా పాపం చేసిన వారి విషయంలో మరో విధంగా దేవుడు వ్యవహరిస్తాడు.

అయితే ఇటువంటి ఉదాహరణ బోధించేది, ఈ సూత్రమునే! ఇటువంటి సంఘటనలు మినహాయించదగినవి. నియమం ఏమంటే, దేవుడు అవిధేయులను శిక్షిస్తాడు. దేవున్ని సంతోషపెట్టుటకు ఆశించేవారు "ఏదైనా పర్వాలేదులే" అన్న భక్తితో వాక్యాన్ని సమీపించవచ్చని, దేవుడు ఏ ఆరాధననైనా అంగీకరిస్తాడని, ఆయన విధులను అతిక్రమిస్తే క్షమిస్తాడని ఈ మినహాయింపు సంఘటనలను సూచించడం లేదు. ఒక వ్యక్తి ఉద్దేశపూర్వకంగా దైవిక

ఆజ్ఞకు అవిధేయత చూపడమును తీర్పు దినమున దేవుడు క్షమిస్తాడని తన రక్షణను ఎవరూ పోగొట్టుకొన ఇష్టపడరు.

## ముగింపు

దేవుని వాస్తవిక ఆజ్ఞలు ప్రత్యేకమైనవి. వాటి నిర్దిష్ట ఆవశ్యకతలు ఇతర మతాచారములను నిషేధిస్తున్నాయి. అంతేగాకుండా, నిషేధించబడిన మతాచారములను ఆచరించువారు దేవునిచే శిక్షనొందే ప్రమాదంలోనున్నారని వాక్య బోధన స్పష్టం చేస్తుంది.

ఇటువంటి ముక్తాయింపు ఇరవయొకటవ శతాబ్దంలోని అనేకమందికి "మింగుడుపడనిదిగానుంది." దేవునిచే నియమింపబడిన మతాచారములకు అవిధేయులైయుండడం అనేది పాపం అని అది నిత్య నాశనమునకు కారణమవుతుందనే విషయం కంటే ఏదీ ప్రసిద్ధం కాదు. మరొకరు తప్పు అని చెప్పడమే "తప్పు" అని ఎంతమంది భావిస్తున్నారు. అయితే, లేఖనములను వ్యాఖ్యానిస్తే వాటిని అన్వయిస్తుండగా, మన ప్రాథమిక భక్తి దేవుడు, ఆయన వాక్యం మీదనే ఉండాలి గాని ఇతర ప్రజలు లేదా నవీన సంప్రదాయాలమీద కాదు.

ఇతరులు ఏం చెప్తున్నారు, ఏం చేస్తున్నారు, ఏం నమ్ముతున్నారు అన్నది వాక్యభాగంలో ప్రధాన అంశం కాదు. మనం వాక్యాన్ని శ్రద్ధగా చదివి, దేవుని చిత్తాన్ని ఎరిగి, దాన్ని జరిగించడం ద్వారా దేవుని కృప ద్వారా మనం రక్షింపబడతామన్నదే ప్రధాన అంశం మరియు ఆదరణ పొందగలం.

---

సూచనలు

[1]అమెరికాలోనివారు తమ పన్నులను చెల్లించుటకు అఖరు తేది ఏప్రిల్ 15 అని విధి విషయంలో, ఈ విధే కొన్ని మినహాయింపులనిస్తుంది. అయితే ఆ మినహాయింపులు ఆ నియమాన్ని కాదనడంలేదు. ఏ పౌరుడైన సమయంలో దాన్ని కట్టకపోతే అతడు చట్ట వ్యతిరేకంగా శిక్షించబడతాడు. [2]ప్రభురాత్రి భోజన నిమిత్తం సంఘం కనీసం వారానికి ఒక్కరోజైనా, వారం మొదటి దినాన కూడుకోవాలి. దానికి తోడుగా ఎన్నిసార్లు కూడుకోవాలన్న విషయాన్ని లేఖనాలు చెప్పడం లేదు. [3]ఈ నియమం ఇతర సందర్భాలకూ అన్వయించబడాలి. వాయిద్యమునుపయోగించడం అనేది ఉదహరణగా వాడబడింది. ఎందుకంటే, ఇది అనేకమందిని వేదిస్తున్న సమస్య. [4]వాయిద్యముల సంగీతం అనేది పాడడం అనే అర్థంలో నిషేధించబడితే, మరి పాటల పుస్తకాలు ఎందుకు నిషేధించబడలేదు? ఎందుకంటే, వాయిద్యములు వాయిండచం అనేది పాడడం అనే విభాగంలోనిదే. అవి రెండు రకాల సంగీతాలు. స్వర సంగీతం, వాయిద్య సంగీతం. ఏ రకమైన సంగీతం సంఘంలో ఉపయోగించబడాలో దేవుడే నిర్దేశించాడు. పాటల పుస్తకాలు అనేవే సంగీత రకం కాదు. కాబట్టి అవి ఆరాధనలో వాడబడుటకు అనుమతించబడ్డాయి. [5]మరియొక ఉదాహరణ 2 దినవృత్తాంతముల 30లో కనబడుతుంది. ఇందులో యూదులు పస్కాపండుగను జరుపుకోవడం గురించి హిజ్కియా దినములలో పస్కా విషయమై కాలం, విధాన, విధులు గైకొనకపోవడం గురించి కనబడతుంది. ఆ సందర్భంలో ధర్మశాస్త్ర విదిని అనుసరింపడంలో వైఫల్యం విషయమై దేవుడు వారిని ఖండించిన లేఖనాలు కనబడవు. [6]ఆ సందర్భంలో దోషుల హృదయాలు సరిగానే ఉన్నాయి కాబట్టి దేవుడు వారి యెడల కృప చూపించాడని వ్యాఖ్యానకర్తలు చెప్తుంటారు. R. Laird Harris యిలా వ్రాస్తున్నాడు, "... మోషే సంతృప్తితో ఉన్నాడు, ఎందుకంటే అహరోను నిర్లక్షంగానో, యాంత్రికంగానో వ్యవహరించలేదుగాని, బాధ్యతగా యథార్థతతో వ్యవహరించాడు. బలి అర్పణం విషయంలో యాంత్రికత కంటే, హృదయ వైఖరి ఎంతో ప్రాముఖ్యం అని పాత నిబంధనలో చూస్తాము (1 సమూయలు15:22; 2 దినవృత్తాంతములు 30:19)" (R. Laird Harris, "Leviticus," in *The Expositor's Bible Commentary,* vol. 2, *Genesis, Exodus, Leviticus, Numbers,* ed. Frank E. Gaebelein [Grand Rapids, Mich.: Zondervan, 1990], 567). మోషే సంతృప్తి చెందాడన్న విషయమై Gordon. J. Wenham యిలా చెప్తున్నాడు, "దేవునికి భయపడు వారి విషయంలో వారు చేసిన తప్పుల విషయమై దేవుడు మరింత కృపగా ఉంటాడు. నాదాబు, అబీహుల వలే ఆయన సన్నిధిలో అజాగ్రత్తగా ఉండువారివలె కంటే వీరిపై దయ చూపుతాడు [చూడండి

లేవీయకాండము 10:1–3]" (Gordon J. Wenham, *The Book of Leviticus,* The New International Commentary on the Old Testament [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1970], 160). అహరోను తన కుమారుల దోషాన్ని తనపై వేసుకున్నాడని Burton Coffman చెప్తున్నారు. పాత నిబంధనలోను, "దేవుని ధర్మశాస్త్రంకంటే దయ ఎక్కువగా ఎంచబడిందని ఈ వాక్యం సూచిస్తుందని చెప్తున్నారు" (James Burton Coffman, *Commentary on Leviticus and Numbers* [Abilene, Tex.: ACU Press, 1987], 88).